THE HINDU

## Today's Paper » NATIONAL » ANDHRA PRADESH

Published: November 6, 2013 00:00 IST | Updated: November 6, 2013 05:43 IST

# Fishermen exploring new avenues

P. Samuel Jonathan

***CIFT holds training programme in new techniques in fish processing***




Women making various fish delicacies at a programme organised by Central Institute of Fisheries Technology at Kothapalem on Tuesday.— Photo: T. Vijaya Kumar

Families at this tiny village at the mouth of Bay of Bengal depend on the sea for their livelihood. Each day, men and women venture into sea hoping for a catch. However, taking advantage of regulations middlemen are making a fortune while fishermen hardly get enough money to feed their family members. Now, thanks to the support extended by the Central Institute of Fisheries Technology based at Visakhapatnam, fishing community is exploring new avenues. An Entrepreneurship Development Programme organised by CIFT in association with Repalle based Medical and Cultural Association is holding programmes to train the families in new techniques in drying, processing, value addition and marketing the fish produce.

The sessions turned to be an eye opener for the fishing community as they learnt the importance of hygiene in preserving the fish, refrigeration and value addition to the produce.

“We are training the women in making fish pickles, fish wafers, fish cutlets and other delicacies. The value added fish products will have a long shelf life and can be marketed as well,” B.K Panda, senior technical officer from CIFT, told *The Hindu* during a programme held on Tuesday. Collector S. Suresh Kumar, who addressed the fishermen, later witnessed a demonstration of how the fish wafers were made by cutting dried fish into thin slices. The wafers are then vacuum-packed neatly and sold to departmental stores.

“We will encourage those who want to set up units in fish processing. I will extend all help to the fishing community through the Fisheries Development Corporation and other agencies,” said Mr. Suresh Kumar. Secretary of MCA, V. Prakash Rao said this was the third training programme held for fishermen to provide sustainable livelihood opportunities to them.

Mr. Panda further said good quality of salt, free from Halofilic bacteria and other micro organisms, keeps the fish free from infections. While drying, the fishermen should hang the fish between poles rather than spreading them on floors, which makes them prone to dust and bacterial infections.

Printable version | Nov 6, 2013 4:25:56 PM | http://www.thehindu.com/todays-paper/tp-national/tp-andhrapradesh/fishermen-exploring-new-avenues/article5319711.ece

© The Hindu

# కులవృత్తినే చేయాలని ఏ వేదంలో లేదు

- కలెక్టర్ సురేశ్‌కుమార్
- కొత్తపాలెంలో చేపల పరిశ్రమపై అవగాహన
- పిల్లలను చదివించాలని మత్స్యకారులకు సూచన



మాట్లాడుతున్న కలెక్టర్ సురేశ్‌కుమార్, పక్కన డాక్టర్ ప్రకాశరావు తదితరులు

నిజాంపట్నం, న్యూస్‌లైన్

కులవృత్తినే కొడుకు చేయాలనేది ఏ వేదంలో లేదని కలెక్టర్ ఎస్ సురేశ్‌కుమార్ తెలిపారు. రేపల్లెకు చెందిన మెడికల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ సౌజన్యంతో కొత్తపాలెం పంచాయతీ నక్షత్రనగర్‌లో మంగళవారం చేపల పరిశ్రమపై అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ సురేశ్‌కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాభివృద్ధిలో చదువు ప్రధానమని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలను చదివించాలని కోరారు. ఆర్థికంగా, సామాజికంగా ఎదగడానికి విద్యయే మార్గమన్నారు. చేపల పరిశ్రమపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ అవకాశాన్ని మత్స్యకారులు సద్వినియోగపరుచుకోవాలని సూచించారు. పదో తరగతి పైన చదివిన నిరుద్యోగులకు చేపల పరిశ్రమపై శిక్షణను ఇప్పించేందుకు కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు. అనంతరం శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన చేప, రొయ్యల వంటకాలను కలెక్టర్ పరిశీలించారు. ఎంసీఏ వైస్‌చైర్మన్ డాక్టర్ వి.ప్రకాశరావు అధ్యక్షత వహించిన కార్యక్రమంలో సర్పంచ్ దండుప్రోలు కోటేశ్వరమ్మ, ఎంపీడీవో మాథ్యూబాబు, తహశీల్దార్ రాజారత్నం, ఎంసీఏ మెంబర్స్ డాక్టర్ వి.రాధాకృష్ణమూర్తి, డాక్టర్ కె.వాసుదేవరావు, డాక్టర్ ఎన్‌టీ రాజుదేవ ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

**ఉన్నత పాఠశాల ఏర్పాటుకు వినతి..**

కొత్తపాలెం పంచాయతీ పరిధిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏర్పాటు చేయాలని స్థానికులు కలెక్టర్‌ను కోరారు. తాగునీటి సమస్య అధికంగా ఉందని తెలిపారు. నక్షత్రనగర్ రేవు ద్వారా 300 చిన్నబోట్లు వేటకు వెళుతున్నాయని ఈ బోట్లకు డీజిల్ సబ్సిడీ ఇవ్వడం లేదని పలువురు మత్స్యకారులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన కలెక్టర్ పాఠశాల ఏర్పాటుపై అధికారులతో వివరాలు తెప్పించుకుని పరిశీలిస్తానని చెప్పారు. గ్రామంలో వాటర్ స్కీమ్‌ను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఫెడరేషన్‌లో రిజిస్ట్రేషన్ ఉన్న బోటుకు డీజిల్ సబ్సిడీ వర్తిస్తుందని, వివరాలను జిల్లా అధికారుల నుంచి తెప్పించుకుని పరిశీలిస్తానని తెలిపారు.

**మండల అధికారులపై అసహనం..**

మండలంలో ఎన్ని వసతిగృహాలు ఉన్నాయి, కొత్తపాలెంలో ఎంతమంది విద్యార్థులు ఉన్నారని మండల అధికారులు అడిగారు సరైన సమాచారం రాకపోవడంతో మండలంలోని సమాచారాన్ని నేను అడిగి తెప్పించుకోవాలా మీకు ఇవ్వడం తెలియదా అంటూ అధికారులపై అసహనాన్ని వ్యక్తం చేశారు.

---

రేపల్లె, భట్టిప్రోలు, నగరం, చెరుకుపల్లి, నిజాంపట్నం

# శాస్త్రజ్ఞుల సూచనలు పాటించండి

## ఆర్థికాభివృద్ధిని పెంపొందించుకోండి

### కలెక్టర్ సురేష్‌కుమార్

నిజాంపట్నం: మత్స్యకార కుటుంబాలు శాస్త్రజ్ఞుల సూచనలు, సలహాలు పాటిస్తూ ఆర్థికాభివృద్ధిని పెంపొందించుకోవాలని కలెక్టర్ సురేష్‌కుమార్ అన్నారు. మండలంలోని కొత్తపాలెం పంచాయతీలోని నక్షత్రనగర్ గ్రామంలో రేపల్లె ఇండియన్ మెడికల్ అసోసియేషన్, విశాఖపట్నం సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ టెక్నాలజీ సైంటిస్టులచే మంగళవారం చేపల పరిశ్రమపై అవగాహన సదస్సు, శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సభకు ఎంసీఏ ఉపాధ్యక్షుడు డాక్టర్ ప్రకాశరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మత్స్యకారుల పిల్లలకు ఉన్నత చదువులకు ప్రభుత్వ సహాయ సహకారాలు అందిస్తామన్నారు. మత్స్యకారుల కోసం మినీ లైట్ హౌస్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పక్కా గృహాలను నిర్మించుకునేందుకు నివేశన స్థలాలు మంజూరు చేస్తామని, కొత్తపాలెం పంచాయతీలో మత్స్యకారులకు వైద్య సేవలకు సబ్‌సెంటర్‌ను ఏర్పాటుచేయిస్తామన్నారు. అ నంతరం మత్స్యకార మహిళలు ఏర్పాటు చేసిన వివిధ రకాల చేపల వంటకాలను కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజారత్నం, ఎమ్పీడీవో మ్యాథ్యూబాబు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏ ఈ రాజు, కార్యదర్శి శివశంకర్, సర్పంచ్ డి.కోటేశ్వరమ్మ, డి.వెంకటేశ్వరరావు, డాక్టర్లు రాధాకృష్ణమూర్తి, వాసుదేవరావు, రాజేంద్రప్రసాద్, పిఎస్ కుమార్, వి.లక్ష్మీనారాయణ, పి.మురళీధరరావు, బి.బలరాం, రేణుకాశ్రీనివాసరావు, బుల్లిబాబు, రమేష్ పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న కలెక్టర్ సురేష్‌కుమార్

6-11-2013

ఆంధ్రజ్యోతి